# ఉహద్ యుద్ధ సందర్భమున సంభవించిన సంఘటనల ప్రస్తావన
# పాలస్తీనా అమాయకుల కొరకు మరల దుఆల పిలుపు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.12.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ ۞ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۞ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ۞ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۞ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ۞ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ ۞ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۞ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ۞

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

గత ఖుత్బాలో ఉహద్ యుద్ధం గురించి ప్రస్తావన జరుగుతుండెను. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్‌హు వివరించిన విషయాలను సంక్షిప్తంగా ప్రస్తావింతును. వారు (రజి) ఇట్లనిరి. అవిశ్వాసుల సైన్యం బద్ర్ యుద్ధం తర్వాత రణ రంగం నుండి పారిపోతూ ఇట్లు ప్రకటించిరి. వచ్చే సంవత్సరం మేము మరల మదీనాపై దాడి చేసి తమ ఓటమికి ముస్లింలతో ప్రతీకారము తీర్చుకుంటాము. కావున ఒక సంవత్సరం తర్వాత పూర్తి సన్నాహాలతో వారు మదీనాపై దాడికి పాల్పడిరి. మక్కా ప్రజలకు ఎంత కోపముండెననగా బద్ర్ యుద్ధం తర్వాత వారిట్లు ప్రకటన చేయించిరి. తమ మృతులపై రోధించే అనుమతి ఎవ్వరికి లేదు. వచ్చే వ్యాపార బృందాల ఆదాయం యుద్ధం కొరకు కేటాయించబడును. కనుక పెద్ద సన్నద్ధత తర్వాత మూడు వేల సైనికుల కంటే అధిక సంఖ్యలో ఒక సైన్యం అబూసుఫ్యాన్ నాయకత్వంలో మదీనాపై దాడికి దిగెను.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో సలహాలు సేకరించిరి. అనగా మనం నగరంలో ఉంటూ పోటీకి దిగాలా లేక బయటికి వెళ్లి ఎదుర్కొనాలా! వారి స.అ.స. స్వంత అభిప్రాయం మేరకు శత్రువుకు దాడి చేసే అవకాశమివ్వవలెను. తద్వారా యుద్ధం ప్రారంభించే బాధ్యత శత్రువుపై పడును, ముస్లింలు తమ ఇంట్లో కూర్చొని దాడిని ఎదుర్కోగలరు. కాని బద్ర్‌లో పాల్గొనని దైవమార్గంలో అమరత్వం పొందాలనే కోరిక నవయువకుల మనసులలో నున్నందున బయటికి వెళ్లి పోటీ చేయాలనే కోరికను వెల్లడించిరి. ఇదే సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక స్వప్నంను కూడ ప్రస్తావించిరి. అందులో కొన్ని ఆవులు వధించబడుతున్నవి, వారి స.అ.స. ఖడ్గ మొన విరిగిపోంది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మరో దృశ్యం కూడ ఇట్లు తిలకించిరి. వారు స.అ.స ఒక గొర్రె వీపున సవారీ అయినారు. అనుచరులు (రజి) సందేహం అడిగినప్పుడు హుజూరె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా స్వప్నాల భావమును ఇట్లు తెలిపిరి. ఆవులు వధించబడుట అనగా నా అనుచరులు (రజి) కొందరు ఈ యుద్ధంలో అమరులైతారు. ఖడ్గ మొన విరుగుటనగా నా

సమీప బంధువులలోని ఎవరో ప్రముఖుడు అమరుడగును లేదా ఇదే యుద్ధంలో నాకే ఏదేని బాధ కలుగును. రక్షణ కవచంలో హస్తము పెట్టుటనగా మనం మదీనాలోనే ఉండుట ఎక్కువ మంచిది. గొర్రెపై సవారీ అగుటనగా మనం అవిశ్వాసుల సైనిక నాయకునిపై విజయం సాధించెదము. వాస్తవానికి ఈ స్వప్నంలో ముస్లింలకు ఇట్లు స్పష్టం చేయబడెను. వారు మదీనాలోనే ఉండుట మంచిది. కాని స్వప్న భావం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వంతంగా తెలిపారు. దాని గురించి దైవవాణి అందలేదు. కావున వారు స.అ.స. అధికుల అభిప్రాయంను అంగీకరించి, యుద్ధం కొరకు బయటికే వెళ్లాలని నిర్ణయించిరి.

బయటికి వెళ్లి యుద్ధం చేయాలని నిర్ణయించుకున్న తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం సన్నాహాలకు ఆదేశించి, వారు స.అ.స. తాము కూడ సన్నాహాలు చేసుకోసాగిరి. అప్పుడు హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి), హజ్రత్ ఉసైద్ బిన్ హుజైర్ (రజి) ప్రజలకు నచ్చచెప్తూ మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభీష్టానికి విర్దుద్ధంగా నడుచుకొనుటకు బలవంతం చేశారు. కావున ఈ నిర్ణయాన్ని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకే వదిలి పెట్టండి. వారు స.అ.స. ఏ నిర్ణయం తీసుకున్నా అందులోనే మనకు మంచి జరుగును. వారు సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చినప్పుడు యుద్ధ వస్త్రములు ధరించి ఉండిరి. ప్రజలు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తమ ఉద్దేశంను వేడుకొనిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఆయుధాలు ధరించిన తర్వాత అల్లాహ్ తఆలా అతని ప్రవక్త శత్రువులకు అతని మధ్య తీర్పు వెల్లఢించనంత వరకు ఆయుధాలు తొలగించుట సమంజసం కాదు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలిసి బయలు దేరిరి. మూడు బర్ఛీలను తెప్పించి, వాటికి పతాకాలను కట్టిరి. ఔస్ తెగ పతాకము ఉసైద్ బిన్ హుజైర్ (రజి)నకు ఇవ్వగా ఖజ్రజ్ తెగ జెండా హుబ్బాబ్ బిన్ మున్జిర్ (రజి)నకు అందించగా ముహాజిర్ల పతాకంను హజ్రత్ అలీ (రజి)నకు అందించిరి. మదీనాలో మిగిలిన వారికి నమాజ్ చదివించుటకు ఇబ్నె ఉమ్మె మక్తూమ్‌ను తమ నాయిబ్‌గా నియమించిరి. ముస్లింల సైన్యంలో రెండు అశ్వములు ఉండగా రక్షణ కవచం ధరించిన ఒక వంది మంది ఉండిరి.

మార్గమధ్యలో యూదుల ఒక సమూహం ముస్లిం తరపున యుద్ధంలో పాల్గొనుటకు వచ్చెను. అవిశ్వాసులకు పోటీగా యూదుల సహాయం తీసుకొనుటకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరాకరిస్తు వారిని యుద్ధంలో పాల్గొనకూడదని చెప్పిరి. ఇలాగే 15 సంవత్సరంల కంటే తక్కువ వయసున్న బాలులను యుద్ధంలో పాల్గొనకూడదని నివారిస్తు వారిని తిరిగి పంపివేసిరి.

ఇస్లామీ సైన్యం రాత్రి విడిది చేసినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 50 మంది సైనికులను ముహమ్మద్ బిన్ ముస్లిమ (రజి) నాయకత్వంలో ఇస్లామీ సైన్య కాపలాకు రాత్రంతా నియమించిరి.

అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ మొదట ముస్లిం వెంట వచ్చెను. కాని మార్గమధ్యలోనే తిరిగి వెళ్లి పోయెను. దీని వివరాలు ఇట్లు గలవు. సెహ్రీ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

షేఖైన్ ప్రాంతం నుండి బయలు దేరాలని ఆదేశించిరి. మదీనాకు ఉహద్‌కు మధ్యనున్న షౌత్ నామం గల ప్రాంతంలో నమాజ్ సమయం అయినందున ఫజ్‌ర్ నమాజ్ చదివించిరి. షౌత్ అనేది కనాహ్‌లో మరియు మదీనా మధ్యలో నున్న ఒక ప్రాంతం. ఇదే చోట అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ దాంబికులైన తమ సహచరులతో తిరిగి వెళ్లిపోతూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఒంటరిగా విడిచిపెట్టెను. తిరుగి పోతూ అబ్దుల్లాహ్ ఇట్లనెను. మీరు నా మాట వినకుండా అబ్బాయిల మాట విన్నారు. మేమెందకు మా ప్రాణాలు అర్పించవలెను. అబ్దుల్లాహ్ బిన్ ఉబైతో దాంబికులు తిరిగి వెళ్లిపోయిన తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నటువంటి అనుచరుల సంఖ్య ఏడు వందలే ఉండెను. ఈ సందర్భంన అన్సార్‌తో పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. మదీనాలో ఉన్న టువంటి మన మిత్రపక్షమైన యూదులతో మనం సహాయం తీసకోవచ్చును కదా! మనకు వారి సహాయం అవసరం లేదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం నమాజ్ చదివించిన తర్వాత వివరంగా ప్రసంగించిరి. ధర్మంను ఎలా ఆచరించాలో అందులో ముస్లింలకు పరిపూర్ణ ప్రణాళిక గలదు. ఈ యుద్ధంలో ఖురైష్‌తో పాటు బనీ తహామా తెగ, బనూ కనాన తెగ కూడ పాల్గొనెను. ఇలా అవిశ్వాసుల సైన్య సంఖ్య మూడు వేల వరకు చేరెను. అవిశ్వాసుల సైనికులందరు అయుధాలు ధరించి ఉండిరి.

ఈ యుద్ధం గురించి మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

అనంతరం హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాలస్తీనీయుల కొరకు దుఆలు చేయాలని నేను చెప్తుంటాను. దుఆలు చేస్తూ ఉండండి. గత కొద్ది రోజుల క్రితం కాల్పుల విరమణ తర్వాత ముందుగా భావించినట్లే జరుగుతున్నది. ఇస్రాయీలీ ప్రభుత్వం గతం కంటే ఎక్కువ వేగంతో గాజాలోని ప్రతి ప్రాంతంలో ఇప్పుడు బాంబులు విసురుతు దాడులు చేస్తున్నారు. మరల అమాయక పిల్లలు, పౌరులు అమరుల వుతున్నారు. ఇప్పుడు ఈ దాడులను అమెరికాకు వ్యతిరేకంగా ఒక కాంగ్రెస్ ప్రతినిధి బహుశా అతడు యూదుడు కావచ్చును ఇప్పుడు అధికమైపోయిందని, దీనిని నిలువరించుటకు అమెరికా తన పాత్ర పోషించవలెనని అన్నారు. అమెరికా అధ్యక్షుడు కూడ ఈ బాంబుల దాడిని నిలిపివేయాలని మెత్తటి పదాలలో వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పుడు ఉత్తర దక్షిణాన సమానంగా దాడులు జరుగుతున్నవి. ఉత్తరాన ఏమి జరగదని, అక్కడికి వెళ్లిపోండని ఇంతకు ముందు అనేవారు. ఇప్పుడు అక్కడ కూడ ఇదే పరిస్థితి కొనసాగుతుంది.

ఈ అమెరికా అధ్యక్షులు గారు ఏదో మానవ సానుభూతితో మాట్లాడిన పదాలు కావు. ఎలాంటి అపోహలో ఉండకూడదు. ఇదంతా తమ స్వార్థం కొరకు మాట్లాడుతున్నారు. వీరు ఓట్లు పొందుటకు ఇదంతా చేస్తున్నారు. పాలస్తీనీయులు లేదా ముస్లింల పట్ల వీరికెలాంటి సానుభూతి లేదు.

ఇంకా ముస్లిం దేశాలున్నాయి. వారి పదాల ధ్వని కొంత పెరిగినది. కాని వీరందరు ఏకమై యుద్ధం నిలుపుదల కొరకు ప్రయత్నించనంత వరకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ముస్లింలలో అల్లాహ్ తఆలా ఐక్యతను ఏర్పాటు చేయుగాక! ముస్లింలలో ఐక్యత లేకపోవడమే కాక ఒక ముస్లిం మరో ముస్లింను హత్య చేస్తున్నాడని, చంపుతున్నాడని ముస్లిమేతరులకు తెలుసు. యెమెన్‌లో ఏమి

జరగడం లేదు, ఇదే విధంగా ఇతర దేశాలున్నాయి. వేలాది పిల్లలు, అమాయకులు ముస్లింల చేతులలో మరణిస్తున్నారు. కొన్ని చోట్ల లక్షలు మరణిస్తున్నారు. ఇదే విషయం ఇతరులకు ధైర్యం కలిగిస్తున్నది. వీరు స్వయాన తమపైనే హింసకు దిగుతున్నారు, మనం వీరిని హింసించినచో ఎలాంటి తేడా రాదు. ముస్లింలకు ముస్లింల ప్రాణాల చింతన లేనప్పుడు శత్రువులకెందుకు చింతన కలుగును. ఒక ముస్లిం మరో ముస్లింను హత్య చేసినచో అతడు నరకవాసి అని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా చాలా తీవ్రంగా హెచ్చరించాడు. ముస్లింలు ప్రపంచంలో హింసను పెంచువారు కాక హింసను అంతము చేయువారగుదురు గాక!

యు.ఎన్.ఓ.కూడ తమ గొంతను పెంచుటకు ప్రయత్నించెను. కాని వారి మాట ఎవరు వింటారు. మేము ఇలా చేస్తాము, అలా చేస్తామని వీరంటారు. కాని ఏమి చేయలేరు. ఇంతకు ముందు కూడ నేను జమాఅత్‌ల ద్వారా సందేశం పంపాను. మనం దుఆలతో పాటు తమ తమ మిత్రులలో, పరిచయమున్న వారిలో, తమ జమాఅత్‌ల రాజకీయ నాయులకులు ఈ హింసను నివారించుటకు, అంతం చేయుటకు వరుసగా శ్రద్ధ కలిగిస్తు కృషి చేయవలెను. ఇదే విధంగా తమకు తెలిసిన వారిలో ఈ విషయంను వ్యాపిపం జేస్తూ ఈ దౌర్జన్యంను అంతం చేయుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా అమాయకుల ప్రాణాలను రక్షించుగాక!

చివరలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇద్దరు మృతులు అనగా కీ॥ శే॥ మౌలానా అబ్దుల్ హకీమ్ అక్మల్ గారి భార్య గౌ॥ మస్‌ఊదహ్ బేగం గారి మరియు జీవిత సమర్పితులు అనగా తాలీముల్ ఇస్లాం హైస్కూల్ రబ్వా ఉపాధ్యాయులు మాస్టర్ అబ్దుల్ మజీద్ గారి సద్గుణాలను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి వారి క్షమాపణ, స్థాయి అంతస్తులు పెరగాలని దేఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*